నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
13 మార్చి 2024
పేజీలు 8

**అబార్షన్ హక్కు**

అబార్షన్ హక్కులను రాజ్యాంగబద్ధం చేయాలని ఫ్రాన్స్ నిర్ణయించింది. ఈ తరహా నిర్ణయం తీసుకున్న ప్రపంచంలో తొలి దేశం నిలిచింది. ఆ దేశంలో అబార్షన్ అనేది 1975లోనే చట్టపరమైన హక్కుగా ఉంది. తాజాగా రాజ్యాంగ హక్కుగా మార్చనున్నారు.

## కుటుంబ సహకారంతోనే

**కుటుంబ నేపథ్యం?**

- మాది మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, నాగోల్. భర్త వెంకటరమణ వ్యాపారి. మాకు ఇద్దరు పిల్లలు. నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో 6-10వ తరగతి వరకు చదివాను. డిగ్రీ, బీఈడీ జనగామలో, ఎమ్మెస్సీ, ఎంఏ ఇంగ్లిష్, దూరవిద్యలో హైదరాబాద్‌లో రెండు పీజీలు పూర్తి చేశాను. నాన్నకు అనారోగ్యం వల్ల ఇంటర్‌లోనే పెళ్లి చేశారు.

**ఎలా ప్రిపేరయ్యారు, ఎన్నో అటెంప్ట్‌లో ఉద్యోగాలు సాధించారు?**

- రోజూ 12 గంటలు పుస్తకాలతో కుస్తీ పట్టాను. అకాడమిక్ బుక్స్ ప్రిపేరయ్యాను. విక్రమ్ బయో సైన్స్ మెథడ్ చాలా మేలు చేసింది. వీలునుబట్టి నా స్నేహితురాలు షర్మిలతో కలిసి చదివేదాన్ని. మానసికంగా ఆమె సపోర్ట్ ఎంతో ఉపయోగపడింది. చదివిన సబ్జెక్టుపై రోజూ వాట్సప్ కాల్, వీడియో కాల్‌లో చర్చించాం. కరెంట్ అఫైర్స్ కోసం దినపత్రికలు చదివాను. దీని వల్ల మంచి ఫలితాలు మా కళ్లముందుకొచ్చాయి. టీచింగ్ ఫీల్డ్‌లో ఉండటం వల్ల ఉద్యోగాల సాధనలో బాగా హెల్ప్ అయ్యింది. సెకండ్ అటెంప్ట్‌లో టీజీటీ, పీటీజీ బయో సైన్స్‌లో జాబ్స్ సాధించాను. మెథడ్‌లో 70, కంటెంట్‌లో 75 మార్కులు వచ్చాయి. పీజీటీ అపాయింట్‌మెంట్ లెటర్ అందుకున్న క్షణంలో హ్యాపీగా ఫీలయ్యాను. జేఎల్ కొద్దిలో మిస్సయ్యింది. అన్నయ్యలు, భర్త సహకారం లేకుంటే ఇంత దూరం వచ్చేదాన్నే కాదు.




పాముకుంట్ల అరుణ

**కుటుంబాన్ని, చదువును ఎలా బ్యాలెన్స్ చేశారు?**

- చదవాలనే శ్రద్ధ ఉంటే ఏదీ అడ్డు కాదు. దానికి నేనే మంచి ఉదాహరణ. అన్ని విధాలుగా భర్త సహకారం అందించారు. వాకింగ్ చేయడం, ఫ్యామిలీతో గడిపే సమయమే నాకు రిలీఫ్. మోటివేషన్ కొటేషన్స్ చదివేదాన్ని. అందుకే సెకండ్ అటెంప్ట్‌లో ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించాను. చదవకపోవడానికి కారణాలు వెతికేవారు విజయానికి దూరంగానే ఉంటారు.

**ఉద్యోగార్థులకు ఏం చెప్తారు?**

- సరైన ప్రణాళిక ఉండాలి. నిరాశ దరి చేరకుండా చూసుకోవాలి. కష్టాలను జయిస్తేనే విజయం సులువవుతుంది. సిలబస్‌పై కమాండింగ్ ఏర్పరచుకోవాలి. అకాడమిక్ బుక్స్ ఫాలో కావడం, పోటీ పరీక్షల సమయంలో ప్రిపేరయ్యేవారితోనే ఎక్కువ స్నేహం చేయడం ఉత్తమం.

## నా స్నేహితుడే స్ఫూర్తి..

**కుటుంబ నేపథ్యం?**

- అమ్మ సులోచన, నాన్న సాయిలు వ్యవసాయదారులు. సోదరుడు సురేశ్‌కు కానిస్టేబుల్ జాబ్ మిస్సయ్యింది. మాది తిర్మలాపూర్ గ్రామం, సిద్దిపేట జిల్లా. ఇంటర్ గజ్వేల్, డిగ్రీ సిద్దిపేట, బీఈడీ కోఠీలో, పీజీ సైఫాబాద్‌లో పూర్తి చేశాను.

**ప్రిపరేషన్ ప్లాన్ ఏంటి, ఎన్ని ఉద్యోగాలొచ్చాయి?**

- ఉదయం 5 గంటలకు నిద్రకు Bye చెప్పేవాడిని. రోజూ 10 గంటలు చదివాను. మూడు సంవత్సరాలపాటు ప్రిపేరయ్యాను. మెదక్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో బోధన చేస్తూనే చదివాను. ప్రిపరేషన్ సమయంలో ఓటేయడానికి మాత్రమే ఇంటికెళ్లాను. ఇదే నాకు బాగా ప్లస్ అయ్యింది. మెదక్ డిస్ట్రిక్ట్ లైబ్రరీలో ఎక్కువ సమయం వెచ్చించేవాడిని. NCERT, SCERT బుక్స్ తిరగేశాను. విక్రమ్ సర్ (బాసర ఇన్‌స్టిట్యూట్) బయోసైన్స్ ఆన్‌లైన్ క్లాసులు పదే పదే విన్నాను. మెథడ్‌లో వచ్చిన 64 మార్కులే ఉద్యోగాన్ని డిసైడ్ చేశాయి. ఫస్ట్ అటెంప్ట్‌లోనే పీజీటీ, జేఎల్ బాటనీ ఉద్యోగాలు సాధించాను. వీటి కంటే ముందే సీ-టెట్, సెట్ క్వాలిఫై అయ్యాను.



నీరుడి నరేశ్
(తిర్మలాపూర్, సిద్దిపేట)

**ఉద్యోగాల సాధనలో స్ఫూర్తి ఎవరు?**

- ఐలప్ప (గద్వాల) లేకుంటే నాకు ఈ గుర్తింపు ఉండేది కాదు. పది, ఇంటర్, డిగ్రీలో ఫెయిల్ అయ్యి కూడా లేచి నిలబడ్డాడు. కోచింగ్ లేకుండా స్కూల్ అసిస్టెంట్ (2018) ఉద్యోగం సాధించాడు. ఇంతకన్నా స్ఫూర్తి లేదనుకున్నా. యూట్యూబ్‌లో సివిల్స్ ఫ్యాకల్టీ బాలలత మోటివేషనల్ వీడియోలు చూసేవాడిని. 'రేపే పరీక్ష ఉందనుకొని చదవాలి' అనే మాటను గుర్తుంచుకున్నాను. అదేవిధంగా చదివాను. కష్టపడటం నా తల్లిదండ్రులను చూసి నేర్చుకున్నా.

**ఉద్యోగార్థులకు మీ సలహాలు, సూచనలు?**

- ఫోన్‌కు దూరంగా ఉండాలి. మనల్ని ఎంకరేజ్ చేసేవారితోనే మాట్లాడాలి. చదివిన సబ్జెక్టును క్షుణ్నంగా చదవాలి. బంధువులను, స్నేహితులను కొన్ని రోజులు మరిచిపోవడం ఉత్తమం.

## రోజూ 15 గంటలు ప్రిపేరయ్యాను..




**కుటుంబ నేపథ్యం?**

- మాది ఖమ్మం జిల్లా, వల్లభి గ్రామం. నాన్న సీతారాములు వ్యవసాయ కూలీ. అమ్మ గృహిణి. మాది లోయర్ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. ఇద్దరు సోదరులు బీటెక్ చదివి పోటీ పరీక్షలకు చదువుతున్నారు. డిగ్రీ వరకు ఖమ్మం, ఎంఏ తెలుగు ఓయూలో పూర్తి చేశాను. పీహెచ్‌డీ తెలుగు లో 'పద్య కవిత్వం-మౌలిక భావనలు' అనే అంశంపై పరిశోధన చేస్తున్నాను.

**ఎలా ప్రిపేరయ్యారు?**

- నోటిఫికేషన్‌కు ముందు రోజూ 8 గంటలు, వచ్చాక 15 గంటలు పుస్తకాలతో కూర్చుకున్నాను. ఐదేళ్లు తెలుగు ప్రామాణిక గ్రంథాలు చదివాను. సొంతంగానే ప్రిపేరయ్యాను. ఖర్చుల కోసం క్యాటరింగ్, ఆలయాల్లో అర్చకత్వం చేశాను. ఇంటి వద్ద వ్యవసాయ పనులకు వెళ్లాను. ఎంఏ తెలుగులో గోల్డ్ మెడల్ గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నాను. డీఎల్ గురుకుల తెలుగు ఉద్యోగానికి ఎంపికయ్యాను. ప్రొ. కాశీం సార్ పరిచయంతో నా జీవితం మలుపు తిరిగింది. ప్రస్తుతం ఆయన పర్యవేక్షణలోనే పీహెచ్‌డీ చేస్తున్నాను. ఉద్యోగ సాధనలో ఆయన ఇచ్చిన సలహాలు ఉపయోగపడ్డాయి.

**పోటీ పరీక్షలకు చదివేవారికి మీ సూచనలు?**

- నిరంతరం సబ్జెక్టులను మననం చేస్తూ ఉండాలి. లక్ష్యం ఏర్పరచుకుని ముందడుగు వేయాలి. మౌలిక విషయాలపై అవగాహన అవసరం. తాత్కాలిక చదువు ఫలితాన్ని ఇవ్వదు.

## DEET ఉద్యోగాలు

*Post 1.*

- **Company:** Nalanda Corporate Services Pvt. Ltd.
- **Profile:** Epoxy Expert
- **Qualification:** SSC | Intermediate | ITI | Diploma
- **Experience:** 1 year - 4 year of relevant experience
- **Salary:** Based on the experience
- **Location:** Hyderabad
- **Contact:** 9010025666 | 8096422111 |
- info@ nalanda corporate services. com (edited)

*Post 2.*

- **Company:** Nalanda Corporate Services Pvt. Ltd.
- **Profile:** Maintenance Incharge
- **Qualification:** SSC | Intermediate | ITI | Diploma
- **Experience:** 1 year - 4 year of relevant experience
- **Salary:** Based on the experience
- **Location:** Hyderabad
- **Contact:** 9010025666 | 8096422111 | info@nalandacorporateservices.com (edited)

*Post 3.*

- **Company:** Nalanda Corporate Services Pvt. Ltd.
- **Profile:** Quality Assurance
- **Qualification:** SSC | Intermediate | ITI | Diploma
- **Experience:** 1 year - 4 year of relevant experience
- **Salary:** Based on the experience
- **Location:** Hyderabad
- **Contact:** 9010025666 | 8096422111 |
- info@nalandacorporateservices.com (edited)

*Post 4.*

- **Company:** Nalanda Corporate Services Pvt. Ltd.
- **Profile:** Powder & Liquid Operator
- **Qualification:** SSC | Intermediate | ITI | Diploma
- **Experience:** 1 year - 4 year of relevant experience
- **Salary:** Based on the experience
- **Location:** Hyderabad
- **Contact:** 9010025666 | 8096422111| info@nalandacorporateservices.com

*Post 5.*

- **Company:** Nalanda Corporate Services Pvt. Ltd.
- **Profile:** Store Worker
- **Qualification:** SSC | Intermediate | ITI | Diploma
- **Experience:** 1 year - 4 year of relevant experience
- **Salary:** Based on the experience
- **Location:** Hyderabad
- **Contact:** 9010025666 | 8096422111 | info@nalandacorporateservices.com

*Post 6.*

- **Company:** Nalanda Corporate Services Pvt. Ltd.
- **Profile:** Forklift Operator
- **Qualification:** SSC | Intermediate | ITI | Diploma
- **Experience:** 1 year - 4 year of relevant experience
- **Salary:** Based on the experience
- **Location:** Hyderabad
- **Contact:** 9010025666 | 8096422111 | info@nalandacorporateservices.com

*Post 7.*

- **Company:** Conneqt Business Solutions Limited
- **Profile:** Customer Service - Banking
- **Qualification:** Any graduate degree
- **Experience:** Freshers
- **Salary:** Rs.11800 - Rs.12800 per month
- **Location:** Begumpet, Ranigunj, Poocharam
- **Vacancies:** 100

**Contact:** 9985870004 | kurt. dcruze @conneqtcorp.com (edited)

**మరిన్ని వివరాలకు సంప్రదించండి**

Email: help@tsdeet.com
Phone: 8639217011,
Email: info@workruit.com
Phone: 8688519317
Website: www.tsdeet.com
Website: www.workruit.com